## 1

*రూపాంతరపు జీవితము*
*సమర్పణతోకూడిన జీవితమైయుంది*

# తీవ్రతగల క్రైస్తవ్యం ... ధనిక యౌవన అధికారికి అవసరమైన భక్తి

## (మత్తయి 19:16-22)

తనకు వర్తింపజేయకూడదని మనం కోరుకునే విశేషణం ఏదైనా ఉంటే అది "రాడికల్" అనేదే! మతపరంగా రాడికల్ అంటే, ఒక ముసలివాడు నలిగిపోయిన సూటువేసికొని, తల దువ్వుకోకుండ, తన చొక్కామీద మరకలతో మురికి బూటుతో ఒక వీధి మూలన నిలిచి బైబలుమీద గట్టిగా కొట్టుతూ, "మారు మనస్సుపొందు లేకుంటే నశించిపోతావ్" అని అరవడంలాటి రూపాన్ని చిత్రించవచ్చు! అలాటి వారంగా మనం ఉండగోరం!

కాని, ప్రభువు కోరునదేమి? అనేది నిజమైన ప్రశ్న: ప్రభువు మనలను "తీవ్ర వాదులుగా" (రాడికల్స్‌గా) ఉండగోరుతున్నారా?

ఈ ప్రశ్నను అవగాహనలోనికి తీసికొని రావడానికి, ఒక నిజ అనుభవాన్ని గూర్చి మీకు తెలుపుతాను. పరాయి దేశంలో మిషన్ ఫీల్డ్‌లో పలు సంవత్సరాలు ఒక స్థానిక సంఘంతో పని చేశాం. మేము ఆ పనిని విడిచివచ్చిన కొన్ని సంవత్సరాలు తరువాత, ఆ స్థానిక సంఘం కూడే 4 మైళ్ల దూరంలో, ఒక విధమైన "సంపూర్ణ సమర్పణ" కావాలనే ఉద్యమానికి చెందిన కొందరు అమెరికా ప్రీచర్లు వేరొక సంఘాన్ని ప్రారంభించారు. ఆ ఉద్యమంలో ఉన్నవారిని తీవ్రవాదులు అని పిలువవచ్చు. ఆత్మసంబంధంగా ప్రశ్నింపబడే కొన్ని సంగతులు వారు ప్రకటించుతూ ఆచరిస్తున్నా, ఆత్మలపట్ల గొప్ప తీవ్రత ఉందని మాత్రం ప్రతి ఒక్కరు అంగీకరించి తీరవలసిందే. సంపూర్ణ సమర్పణ అనే విషయంలో వారు చేసే ఉత్తరువులతో మనం ఏకీభవింపలేకపోవచ్చు కాని, సంపూర్ణ తీవ్రవాద సమర్పణ అనేదానితో మనం వ్యతిరేకించవచ్చా? ఎక్కువ ప్రాముఖ్యమైనదేమంటే, మన సభ్యులలోనుండి ఆలాటి సంపూర్ణ సమర్పణను అడగడానికి మనం యిష్టపడకున్నామా?

మేము పనిచేసిన స్థానిక సంఘానికి ఎక్కువ దూరంలో కాకుండ, వేరొక సంఘం ఆరంభింపబడినప్పుడు ఆ ప్రశ్న నాకు అర్థమయ్యింది. మేము మార్పుచేసిన ప్రజలకు ప్రభువుపట్ల వారి బాధ్యతను మేము ఉపదేశించ ప్రయత్నించాం: వారు హాజరు కావాలని, నమ్మకంగా ఉండాలని, యితరులను ప్రభువునొద్దకు నడిపించాలని

నేర్పించాం. కొంతవరకు ఫలభరితులమయ్యాం. సహోదరత్వంలోని అనేక సంఘాలలో వలె, కొందరు బహు నమ్మకంగా ఉంటారు, కొందరు మోస్తారుగా ఉంటారు, కొందరైతే నమ్మకంగానే ఉండరు.

ఆ నూతన స్థానిక సంఘం ఆరంభమైనప్పుడు, "మా సభ్యులలో" కొందరు దాన్ని సందర్శించారు. కొందరైతే వారి సభ్యత్వాన్ని అక్కడ ఉంచుకోవాలనే వాంఛను కనుపరచారు. అక్కడికి పోగోరిన సభ్యులకు అక్కడి సువార్తికులు ఈ విషయాలను తేట పరచారు: అక్కడ సభ్యులైయుండ గోరేవారు ప్రతి ఆదివారం ఉదయం హాజరు కావాలి, వారంలో కనీసం రెండు రోజులు గృహ కూడికలకు హాజరు కావాలి, మరియు ప్రతి సభ్యుడు సాధ్యమైనంత తక్కువ సమయంలో ఆత్మలను రక్షించువాడై ఎవరైన ఒకరిని క్రీస్తునొద్దకు నడిపించాలి.

అప్పుడు ఏమి జరిగిందో నీకు తెలుసా? "మా సభ్యులు" దానిలో భాగం కాకూడదని వెంటనే తీర్మానించుకొని తిరిగి మా స్థానిక సంఘానికి వచ్చారు. యిక్కడ వారు వారానికి ఒక్కసారి మాత్రమే వస్తారు. ... లేకుంటే రాకుంటారు ... నశించినవారిని రక్షించడంలో వారు ఏమీ చేయకపోయినా, మంచి స్థితిలో ఉన్న సభ్యులుగా ఎంచబడతారు.

అట్టి స్థానిక సంఘంతో పనిచేసిన మేము ఎలా ఫీలయ్యామో మీరు ఊహించగలరా? మిళితమైన ఫీలింగ్స్‌ను గూర్చి మాట్లాడు! ప్రశ్నింపబడె సిద్ధాంతాలు ఆచరణలుగల ఆ క్రొత్త గుంపులోనికి మేము మా సభ్యులను పోగొట్టుకోలేదని ఒకవైపు సంతోషించాం. అయితే అదే సమయంలో యిన్ని సంవత్సరాలుగా ఈ ప్రజలకు మేము ఏమి ఉపదేశించామో అంటూ ఆశ్చర్యపోయాం. నులివెచ్చగా ఉంటే సరిపోతుందని మేము వారికి ఉపదేశించామా? ఆయనకు నిజంగా సమర్పించుకొనక పోయినా, క్రీస్తు లక్ష్యపెట్టడా? నీవు నమ్మకంగా హాజరుకాకపోయినా, ధారాళంగా యివ్వకపోయినా, యితరులకు ఉపదేశింపకపోయినా ఫరవాలేదా? క్రైస్తవ్యాన్ని గూర్చి నిండు హృదయంతో ఉండకపోయినా ఫరవాలేదని మనం ఉపదేశింపకపోతే, వారు దాన్ని ఎలా నేర్చుకుంటారు? సంఘారంభానికి సహాయపడి, బాల్యదశలో ఉపదేశించి, వయస్సువచ్చేవరకు నడిపించి త్రోవచూపిన ఈ సభ్యులకు సంపూర్ణ సమర్పణ అనే విషయం ఎంతగాను లేక అయిష్టాన్ని కలుగజేసేదిగా ఉన్నందుకు – మేమేదైనా తప్పుచేశామా?

అయితే ఆ స్థానిక సంఘ విషయంలో ఏది నిజమో వేలకొలది స్థానిక సంఘాల విషయంలో కూడా అదే నిజమని నేను నమ్ముతున్నాను. ఈ అత్యవసర విషయాలలో – అంటే, (దైవీకంగా ఆటంక పరచబడకుంటే) వారంలో నాల్గుసార్లు హాజరు, (బి) ధారాళంగా యివ్వడం, (సి) తేటైన నైతిక జీవితం, (డి) యితరులను క్రీస్తునొద్దకు నడిపించడానికి యథార్థమైన ప్రయాస – లేకుంటే నీవు ఈ స్థానిక సంఘ సభ్యుడవుగా అవసరంలేదు అని ఒక ఆదివారం లేచి నిలిచి ప్రకటించావనుకో, "అయితే సెలవు" అని మరొక సంఘాన్ని ఎందరు వెదకుకుంటారో?

"నేను అదే చేస్తా: నేను వెళ్ళిపోతా అలా వెళ్లిపోడంలో నేనేమి తప్పుచేయలేదు ఎందుకంటె ఆలాటి రూల్స్ చేయడానికి నీకు ఏ హక్కులేదు" అని నీవు తలంచుతూ ఉండవచ్చు. నీవు రైట్ కావచ్చు. కాని, యింకో ప్రశ్నకూడా ఉంది; ఆలాటి కార్యాలు నీ

సామర్థ్యం మెరకు చేయకుండ క్రైస్తవుడననిపించుకునే హక్కు నీకుందా? – క్రీస్తు శిష్యుడనని నిన్ను నీవు పిలుచుకొనడాని యివి అత్యాల్పంగా కోరబడేవి. తీవ్రంగా ఆయనకు సమర్పించుకోవాలని క్రీస్తు నిన్ను అడుగుతున్నారా? ఈ ప్రశ్నకు జవాబివ్వ డానికి, మత్తయి 19:16–22లో కన్పించే ధనవంతుడైన యౌవన అధికారిని గూర్చి చదువుదాం.

ఈ కథనుండి పలు సత్యాలు మనం నేర్చుకోవచ్చు.

## వేటికొరకు మనుష్యులు జీవిస్తారో అవి వారికి రక్షణను ప్రసాదించలేవు

ఈ మనిషిని గూర్చి నీవు అనేక మంచి సంగతులను నీవు చెప్పగలవు. (1) అతడు యౌవనస్థుడు (మత్తయి 19:22). (2) అతడు అధికారి (లూకా 18:18). (3) అతడు ధనవంతుడు (మత్తయి 19:22; లూకా 18:23). (4) అతని మాటను నీవు అంగీ–కరించినట్టయితే – అంగీకరించకుండడానికి ఏ హేతువులేదు – అతడు మంచివాడు; అతడు ఆజ్ఞలను గైకొంటునే ఉన్నాడు (మత్తయి 19:18–20). (5) రక్షింపబడాలనే (ఆసక్తిగలవాడు) అభిలాషగలవాడు (మత్తయి 19:16). (6) నిత్య జీవం ఎలా పొందాలో అనేదాని గూర్చిన సందేశం ఎక్కడ లభిస్తుందో అతనికి తెలుసు; రక్షణకు మూలము యేసే. (7) రక్షింపబడడానికి తానేమి చేయాలో కనుగొనడానికి ఆతురతగలవాడై యున్నాడు. అతడు పరుగెత్తుకొని వచ్చి ఆయన యెదుట మోకాళ్లూనినట్టు మార్కు తెలిపాడు (మార్కు 10:17). (8) అతడు యేసు యొక్క వ్యక్తిత్వాన్ని శీలాన్ని కొంత ఎరిగినవాడై యున్నట్టున్నాడు గనుక అతడు ఆయన యెదుట మోకాళ్లూని, "సద్బోధకుడా" అని ఆయనను సంబోధించాడు (మార్కు 10:17). (9) అతడు యేసుచే ప్రేమించబడ్డాడు (మార్కు 10:21).

దీనంతటితో కూడ అతడు రక్షణలేనివాడైయున్నాడు! నిత్యజీవంపొందడానికి తానేమి చేయాలో అడగడానికి అతడు యేసునొద్దకు వచ్చాడు: "దాని విషయమై ఆందోళన చెందకు అది నీకు యింతకముందే ఉందని" యేసు చెప్పలేదు. *అతని ధనము అతనిని రక్షించలేదు.* ఆ వాస్తవం యేసు యేసు శిష్యులతోచేర్చి యూదులను ఆశ్చర్యపరచి యుండేదే (మత్తయి 19:25). ఒక మనుష్యుడు ధనవంతుడైయుంటేనే నీతిమంతుడై యుంటాడని వారి నమ్మకం. ధనవంతుడు నశించిపోతాడంటే, అది వారి గ్రహింపుకు మించినదైయుంటుంది. ధనవంతుడైయున్నంత మాత్రాన రక్షింపబడ వలసిన అవసరమేమీలేదని మనం తెలిసికోవాలి. *తన అధికారమో లేక గౌరవమో కూడా అతని రక్షింపనేరవు.* తన సమకాలికుల దృష్టిలో అతడు గొప్పవాడైయుండినను అతడు యింకను రక్షణలేనివాడే. అది నీ విషయంలో కూడా సత్యమైయుండవచ్చు. *అతని యవ్వనం రక్షించదు.* దేవుని ఎలా ఆనందింపచేయాలో *ఒక యువకుడు తెలిసికొనగోరడం గొప్పయే.* యువకుడవై యున్నంత మాత్రాన నీవు దేవుని ఆనందింప జేస్తున్నట్టు గ్యారంటీ ఏమీ లేదు.

*అతని మంచితనంకూడ అతని రక్షింపలేదు.* "ఆజ్ఞలు గైకొను"మని మొదటిగా యేసు అతనికి తెలిపారు. ఆ మాటలలో యేసు అతనికి ఎందుకు బదులిచ్చారు? ఆ ధనవంతుడైన యువకుడు ధర్మశాస్త్రంక్రింద ఉన్నాడు గనుక తాను ఏ చట్టంక్రింద జీవిస్తున్నాడో, దానికి అతడు లోబడియుండడం క్రీస్తువారి తొలి అక్కరగా సూచించారు. "ఏమి?" అని ఆ యువకుడు ప్రశ్నించాడు (మత్తయి 19:18). ఆ మనుష్యుడు లోబడినట్టు చెప్పుకున్న ఆజ్ఞల ఉదాహరణను ఆయన యిచ్చారు: "బోధకుడా, బాల్యమునుండి ఇవన్నియూ అనుసరించుచునేయుంటి"నని అతడు బదులిచ్చాడు (మార్కు 10:20). అది నమ్మ వచ్చు (పరిపూర్ణంగా కాకపోయినా) ప్రాథమికంగా అతడిలా చేసియుంటాడు. "ఇకను నాకు కొదువ ఏమని" అతడు ఆయననడిగాడు (మత్తయి 19:20). "ఇకను నీవు చేయవలసిందేమియు లేదు. నీవు మంచి వ్యక్తివి, యింతకుముందే దేవుడు నిన్ను రక్షించాడు" అని యేసు బదులియ్యలేదు. కాని, యింకా అధికమైన ఆదేశాలను యేసు యిచ్చారు. తాను మంచి మనిషియై యుండినప్పటికి అతడు చేయవలసింది యింకను కొంత ఉంది. మంచితనం అతన్ని రక్షించలేదు.

మన జీవిత లక్ష్యాలుగా చేసికొన్నవేవీ – ధనమో, అధికారమో, కీర్తియో, యౌవనమో – మంచితనమో – ఏదియు మన రక్షణకు హామీ అయ్యుండదు.

## యేసు యిచ్చిన గొప్ప ఆదేశాలు ఎల్లప్పుడు ప్రేమతో ఇవ్వబడినవే

ఈ సంభవాన్ని మార్కు రికార్డు యిలా అంటుంది,

> యేసు అతని చూచి అతని ప్రేమించి – నీకు ఒకటి కొదువగానున్నది; నీవు వెళ్లి నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము, ... నీవు వచ్చి నన్ను వెంబడించుమని చెప్పెను (మార్కు 10:21).

ఈ గొప్ప సంగతిని ప్రభువు ప్రేమతో అడిగారు. ఇది చేయడం ఆ యువకునికి నిజంగా క్షేమకరం. యేసుకు యిది తెలుసు, ఆయన అతని ప్రేమించినందున, అది చేయుమని ఆయన అతని అడిగారు. యేసు నిన్ను కూడా ప్రేమిస్తున్నారు. అందుకే సమస్తం తనకిమ్మని ఆయన నిన్ను అడుగుతున్నారు.

## డబ్బు మనుష్యులను దేవుని రాజ్యమునకు వెలుపల ఉంచవచ్చు

రక్షింపబడకుండ డబ్బు నిన్ను ఆటంకపరచవచ్చు ... పరలోకమునుండి కూడా. "ఓ, లేదు," అది డబ్బుకాదు, "ధనాపేక్ష అలా చేస్తుందని ఎవరైనా ఆక్షేపించవచ్చు." నీవు సరిగ్గా చెప్పావు! సమస్య మన సమాజంలో ఉంది – లాభపు – ఆతురత డబ్బు గొఖగుడు, లక్ష్యసాఫల్యారాధనా సమాజాన్ని డబ్బును ప్రేమింపయుందునట్లు చేయడం కష్టం, అది మనకున్నాలేకున్నా అదే సమస్య. ధనికుడైన ఆ యౌవన అధికారిని ఏమిచేయమన్నారో సరిగ్గా దాన్నే చేయుమని అడిగితే, అతనిలా మనలో ఎందరు స్పందిస్తారో? అదే కారణాన్నిబట్టి; మనం మన డబ్బును ప్రేమిస్తాం గనుక డబ్బును ప్రేమించడం విగ్రహారాధనయని, విగ్రహారాధన కొందరిని నరకానికి పంపుతుందని మనకందరికి

తెలుసు! అది నీకు సంభవించే అవకాశముందా?

## ప్రభువు ప్రతి ఒక్కరినుండి అదే కోరుతున్నారు

ఈ యువకునిలోని సమస్తాన్ని ప్రభువు అడగడం న్యాయమని నీకు తోస్తుందా? ఆయన దానిని ఎందుకు అడిగియుంటారు? "-ఎందుకంటె ప్రభువు అతని ప్రేమించాడు గనుక." - మరియు ఆ యువకుని హృదయంలోనికి చూచి, అతడు దేవుని ప్రేమించే దానికంటె తన డబ్బునే ఎక్కువగా ప్రేమించినట్టు [ప్రభువు] గ్రహించగలిగారు. అతనికిని రక్షణకును మధ్య నిలిచింది అతని ధనమే. అందుకే ఆయన దాన్ని వానియొద్దనుండి అడిగారు. ప్రశ్న: యేసు అత్యధికంగా అడిగారా? జవాబు: లేదు! ఆయన వానికి యిచ్చిన దానంతటితో పోల్చితే అదేమీ ఎక్కువకాదు!

ప్రతి ఒక్కరినుండి యేసు అంతగా అడిగియుండలేదని త్వరపడి నీవు మాట్లాడ వచ్చు! ఓ, ఔను. ఆయన అడిగారు! దీన్నిబట్టి, నీకు కలిగినదంతా, నీ కారు, నీ యిల్లు వగైరాలను అమ్మివేయుమని నా భావంకాదు. బ్యాంకులోనుండి నీ డబ్బు యావత్తు తెమ్మని కూడా కాదు. నీకు కలిగినది యావత్తును అడుగుటలో, యేసు నీయొద్దనుండి కూడా ఆలాటిదే కోరుతున్నారు!

నీకు కలిగిన యావత్తుతో దేవుని ప్రేమించుమని ఆయన అంటున్నారు (మత్తయి 22:37). దేవుని రాజ్యాన్ని నీవు మొదట వెదకవలసియుంటుంది (మత్తయి 6:33)! నీ యింటికంటె, నీ దేశంకంటె, నీ తల్లిదండ్రులకంటె, నీ భార్య లేక భర్తకంటె, నీ పిల్లలు, నీ భూములు, నీ డబ్బు, నీ సొంత ప్రాణం కంటెను నీవు ప్రభువును ఎక్కువగా ప్రేమించ బద్ధుడవైయున్నావు (లూకా 14:26, 27, 33)! క్రొత్త నిబంధన ప్రకారము, "నేను క్రీస్తుతో సిలువవేయబడియున్నాను ఇకను జీవించునది నేను కాను క్రీస్తే నాయందు జీవించుచున్నాడు" అని ఒక క్రైస్తవుడు అనాలి (గలతీయులకు 2:20); "మనము బ్రదికినను ప్రభువు కోసమే బ్రదుకుచున్నాము; చనిపోయినను ప్రభువు కోసమే చని పోవుచున్నాము. కాబట్టి మనము బ్రదికినను చనిపోయినను ప్రభువారమైయున్నాము" అని అనేవాడు క్రైస్తవుడు (రోమా 14:8). "నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే చావైతే లాభము" అనేవాడు క్రైస్తవుడు (ఫిలిప్పీయులకు 1:21).

ఈ విషయాలు నిజమైతే (అవి నిజమే), ఆ యౌవన ధనిక అధికారిని అడిగిన దానికంటె నిన్ను అడిగినది ఏమాత్రమైన ఎక్కువైయుంటుందా? నీకు కలిగిన సమస్తాన్ని నీవు అమ్మనవసరంలేదు, కాని నీకు కలిగిన ప్రతిదాన్ని క్రీస్తు పనికొరకు వాడాలి, నీకు కలిగినవి ప్రతీదీ ఆయనకు సమర్పించాలి, అందులో నిన్నుకూడా నీవు చేర్చుకోవాలి! ఆ ధనవంతుడైన అధికారిని ప్రభువు అడిగినది అది. ఆయన నిన్ను నన్ను అడిగేదికూడా అదే!

అది తీవ్రవాదంగా అన్పిస్తుందా? అవును!

మనం తీవ్రవాదులు అన్నట్టు కనబడగోరం. అందంగా అట్ట వేసి బిగించి, నవీనంగా, నాగరికంగా హెచ్చు తరగతిగా ఉన్నంతవరకు మనం మన సిలువలను మోసికొని వెళ్ళతాం. తీవ్రవాదం దాకా వెళ్ళవద్దంటాం! సౌకర్యమైన, మార్పును

సమ్మతించని, అభ్యంతరపెట్టని, బాగుగా ఆలోచించి, [బోటును] కదిలించని మతం ... సాత్వికంగా నెమ్మదిగా పోయే క్రైస్తవ్యం ... లోకాన్ని తలక్రిందులు చేయని విశ్వాసం, ... కాని "తీవ్రవాదమా"? లేదు. వందనాలు!

ప్రతి శ్వాసకు "ప్రెయిజ్‌ద లార్డ్" అనే ప్రజలను మనం వింటాం. "నేను వీరిలో ఒకనికానందుకు దేవునికి స్తోత్రములు" అని మనం రహస్యంగా మాట్లాడతాం. ప్రతి స్థలములో యేసును గూర్చి సాక్ష్యమిచ్చే వారికి, కడకు సామాగ్రిని అమ్మే దుకాణాలలో సైతం "నీవు రక్షింపబడ్డావా?" అని అడిగే ప్రజలను చూస్తాం. మనం దేవురించి నిలిచి లోలోపల యిలా అనుకుంటాం, "వారు ప్రతి ఒక్కరికి ఎంత పరిహాసంగా కన్పిస్తారు!" అని తలంచుతాం. వీధుల్లోగుండా పోయి తలుపులు తట్టుతూ, ప్రజలు తమ మతాన్ని అమ్మేవారిని చూస్తుంటాం, "ఎంత కేవలం! ఎంత సాధారణం! ఎంత నీచం! ఎంత పనికిమాలినతనం! నా చావులోకూడా నేనలా చేస్తున్నట్టు పట్టబడకూడదు?" అని మనం తలంచుతాం. కొన్ని ప్రదర్శనలకు పోని మతస్థులున్నారు ... కొన్ని రకాలైన దుస్తులు వేసికోరు ... దీన్ని బట్టికూడ సంఘ కూడికను మానరు ... తమకు కీడు చేసినా ప్రతికీడుచేయరు ... ఎంత తీవ్రవాదమది అని మనం తలంచుతాం. నేను అలాటివాడను కానందుకు సంతోషిస్తున్నానంటాం!

నా ప్రశ్న ఏమంటే: క్రీస్తును ఆది సంఘాన్ని సూచించునది ఏది? నేను వర్ణించుతూ వస్తున్న తీవ్రవాద క్రైస్తవ్యమా ... లేక అనేకులు అభ్యసించే పూర్ణహృదయములేని, సాంఘీకపు అంగీకారం గల, సౌఖ్యములతో కూడిన మతమా? దీనికి జవాబు యివ్వడానికి, యేసు తీవ్రవాదియా? అనేది ఆలోచించు. ఆయన సిలువ మరణానికి వెళ్లనిష్టపడడం సౌఖ్యమైన, సాంఘీకంగా అంగీకరింపబడె మతమువంటిదా? పౌలు తీవ్రవాదియా? తన పని తన సందేశాన్ని గూర్చి ఎంతో పట్టుదలగా ఉన్నదాన్ని బట్టి అతనికి పిచ్చిపట్టినట్టు జనులు అతన్ని నిందించలేదా? (అపొస్తలుల కార్యములు 26:24). ఆది సంఘం తీవ్రవాదియా? భూలోకమును తలక్రిందులు చేయువారని బైబిలు చెప్పలేదా? (అపొస్తలుల కార్యములు 17:6). తనకు కలిగిన సమస్తాన్ని అమ్మి పేదలకిమ్మని యౌవనుడైన ధనిక అధికారికి తెలపడం తీవ్రవాదపు డిమాండ్ కాదా? అందరికంటె ముందు తన్ను ఉంచుకోమని యేసు నిన్ను అడగడం తీవ్రవాదం కాదా? నా వాదాన్ని ఆపేస్తున్నా.

## యేసు యొక్క తీవ్రమైన డిమాండ్లను అంగీకరించడం మనకు విడిచిపెట్టబడింది (మన యిష్టం)

ఆ యౌవనుడు యేసు డిమాండ్లను అంగీకరించలేదు. "అయితే ఆ యౌవనుడు మిగుల ఆస్తిగలవాడు గనుక ఆ మాట విని వ్యసనపడుచు వెళ్లిపోయెను" (మత్తయి 19:22). ప్రభువు వారికి ఆయన సంఘానికి ఎంత నష్టం జరిగియుంటుంది! తనకు ఏమీ ఉంచుకోకుండ తన్నుతాను అప్పగించుకొనియున్నట్టయితే, ఎంత మంచి జరిగియుండేది! మహాగొప్ప నష్టం ఆ యువకునికే. దీవించబడే అవకాశాన్ని పోగొట్టుకున్నాడు (మత్తయి 19:21, 29). మరియు ప్రభువునకు ప్రయోజనకారిగా

ఉండే అవకాశాన్ని కూడా పోగొట్టుకున్నాడు. ఎక్కువ ప్రాముఖ్యమయ్యింది, నిత్య జీవాన్ని పొందే అవకాశాన్ని అతడు కోల్పోయాడు. తాను గుర్తించగల దానికంటెను – విచారించడానికి అతనికి హేతువుంది. ఆయనకొరకు నీ సమస్తాన్ని వదులుకోమనే ఆయన పిలుపుకు నీ స్పందన ఏమి? సంపూర్ణ సమర్పణతో ఆయనవైపు మళ్ళుతావా, లేక ఆ యౌవ్వనునివలె వెళ్ళిపోతావా? అది నీ యిష్టం!

## ముగింపు

ఈ పాఠంద్వారా నేను సాధింప నిరీక్షించినదేమి? మూడు లక్ష్యాలు:

మొదటిది, ఆలోచించేలా చేయాలని నేను నిరీక్షించా: క్రైస్తవ్యాన్ని గూర్చి నీకున్న భావన. నీ యొద్దనుండి క్రీస్తు అంత తక్కువ కోరుతున్నారనే భావన నీవు ఎక్కడ నుండి తెచ్చుకున్నావు? (అది లోకంలోనుండి వచ్చిందే, పరలోకం నుండి కాదనుకో.) సౌఖ్యంగాను, బాధపరచనదిగాను, పోటి పడనిదిగా క్రైస్తవ్యం ఉందనే ఉద్దేశం నీకు ఎక్కడనుండి వచ్చింది? క్రీస్తునందలి భక్తి ఏమి కోరుతున్నట్టు బైబిలు అంటుందో ఆలోచించు.

రెండవది, నీవు *ఫీల్* అయ్యేలా నేను చేయగోరాను – ప్రత్యేకించి, అసౌకర్యంగా ఫీలయ్యేలా నీకు తోడు ఉన్నందున సంఘానికి వెళ్ళకుండ నేను నిన్ను ఆపలేకపోవచ్చు; కాని అలా చేయడంలో అసౌక్యంగా నీవు ఫీలైనట్టయితే, సరియైన దిశలో ఒక అడుగు ముందుకు వేసినట్టే అయ్యుంటుంది. ఆదివారం రాత్రి ప్రార్థనకు వచ్చేలా నేను నిన్ను చేయలేకపోవచ్చు; కాని యింటివద్ద ఉండడం అసౌకర్యంగా ఉన్నట్టు నేను చేయగలిగినట్టయితే, అది మంచిది. నీవు అసౌకర్యంగా ఫీలుకావచ్చు. తన చిత్తాన్ని చేయకుండడానికి నిరాకరించి కుంటి సాకులు చెప్పే ఆలోచన నీకు ఎక్కడనుండి వచ్చింది?

మూడవది, *క్రియ* జరిగించేలా నిన్ను కదిలించి నిరీక్షించా. నీవు నీ మార్గాలు మార్చుకోవలసియుండవచ్చు. కేవలం చిన్న ఏదో యొక దానితో నీవు ప్రారంభింపవచ్చు. ఉదాహరణకు, నేటినుండి ప్రతి బుధవారం సాయంకాలపు కార్యక్రమానికి నీవు రావాలనున్నావు. లేక నీవు సంపూర్ణంగా వెనుకకు తిరుగవలసిన అవసరం ఉండ వచ్చు. వెనుకబడినందుకో, నులివెచ్చని స్థితి విషయంలోను నీవు నమ్మకత్వం కాని మార్గాల్లో నీవు ఉండియుండవచ్చు. గనుక నూతన సమర్పణ, క్రీస్తు కొరకు నూతన సమర్పణ తిరిగి ఆరంభింపవలసి యుండవచ్చు.

ఈ సమయంలో నీ క్రైస్తవ్యాన్ని గూర్చి ఆలోచించు. అది ధనిక యౌవన అధికారిని పోలియున్నావా? లేక అది "తీవ్రవాద" క్రైస్తవ్యమా?